Regd. No. A-4

THE LARGEST CIRCULATED TELUGU DAILY

ANDHRA PRABHA, VIJAYAWADA.

ఉదయం

ఆంధ్రప్రభ

ఎడిటర్: నీలంరాజు వెంకట శేషయ్య

SIMULTANEOUSLY PUBLISHED FROM VIJAYAWADA & CHITTOOR

"ఆంధ్రప్రభ" చందా వివరాలు

అధికారనియుక్తులను పేజీలు	ప్రతికొలత రు. ప.	తొప్పద్వారా రు. ప.
ఒక నెలకు	2—40	2—65
3 నెలలకు	7—00	7—90
6 నెలలకు	14—00	15—50
సంవత్సరానికి	28—00	31—00

అంతర్జాతీయంలో ఆంధ్రుల ఉజ్వల భవిష్యత్తు

[illegible]

సంపుటి: 26 సంచిక: 201 ★ విజయవాడ 23-7-1961 ఆదివారం ★ 10 పేజీలు వెల: 13 నయాపైసలు

"ట్యునీసియా, ఫ్రాన్సులు తక్షణమే యుద్ధ విరమణ జరపాలి"

యుద్ధాత్పూర్వపు స్థానాలకు ఉభయదేశాల బలాలు తరలివెళ్లాలని భద్రతాసంఘం ఆదేశం

లైబీరియా రాజీప్రతిపాదనకు ఆమోదం

"బిజెర్టా ఫ్రెంచివారి స్వాధీనంకాలేదు"

ప్రెసిడెంట్ టొల్బర్ట్ ప్రకటన

బిజెర్టా, జూలై 22:—

బిజెర్టాలో పోరాటం ఇంకా సాగుతూనే వున్న వేళ ట్యునీషియన్ ప్రెసిడెంట్ టొల్బర్ట్ ఫ్రాన్సియోతో ప్రసంగిస్తూ అన్నారు.

నగరంలో ఫ్రెంచి నౌకాదళాలు బిజెర్టా పూర్తిగా ఫ్రెంచి దళాల వశమైనట్లు ప్రకటించాయి. "మరికొంత భాగం మాత్రమే ఆక్రమించుకోవలసి వున్నట్లు చెప్పాలి" అని టొల్బర్ట్ అన్నారు.

భద్రతా సంఘంలో బ్రిటన్, అమెరికాలు చేసిన ప్రతిపాదనను ఆయన తన విచారాన్ని ప్రకటించారు.

భద్రతా సంఘంలో రష్యా, అరబ్ రిపబ్లిక్‌లు చేసిన ప్రతిపాదనకు ఆయన తన కృతజ్ఞతలు తెలియజేశారు.

బిజెర్టా, జూలై 22:—

ట్యునీసియాలో తక్షణం యుద్ధవిరమణ జరగాలని, బిజెర్టాస్థావరంపై యుద్ధం ప్రారంభం కాకముందు తామున్న స్థానాలకు ఉభయ పక్షం సేనలు తరలివెళ్ళాలని కోరుతున్న వైబీరియా రాజీతీర్మానాన్ని భద్రతాసంఘం నేడు ఆమోదించింది.

వైబీరియా తీర్మానానికి పదిరాజ్యాలు అనుకూలంగా ఓటు చేశాయి. ఫ్రాన్సు మాత్రం తటస్థంగా వుండి పోయింది.

చర్చ వివరాలు

బిజెర్టా స్థానరంపై కొనసాగుతున్నయుద్ధానికి వెంటనే ఫ్రాన్సు, ట్యునీసియాలు సంప్రతింపులు ప్రారంభించాలని నేడు ఇంతకు ముందు భద్రతాసంఘం సమావేశంలో బ్రిటన్, అమెరికాలు ప్రతిపాదించాయి.

సమితి ప్రధానకార్యదర్శి హామర్‌షెల్డ్ మాట్లాడుతూ వెంటనే యుద్ధవిరమణ అమలు జరపాలని ఫ్రాన్సు, ట్యునీసియాలకు విజ్ఞప్తి చేశారు.

ట్యునీసియాలోని పరిస్థితి ప్రపంచ 'శాంతి భద్రతలకు' ప్రమాదకరంగా పరిణమించే మూడు ఫ్రెంచి యుద్ధనౌకలు ట్యునీసియనుల దిగ్బంధనను భగ్నంచేసి బిజెర్టా నౌరున్ముండా ముందుకు సాగినవి.

భద్రతాసంఘంలో సోవియెట్ ప్రతినిధి ఫ్రెంచి కలోనియలిజాన్ని అతితీవ్రంగా నిరసించి విమర్శించిన సమయంలో ఫ్రెంచి ప్రతినిధి తమ కాదన్నట్లు కూర్చొన్నారు.

ట్యునీసియాపై ఫ్రాన్సు జరిపిన దురాక్రమణ ఉత్తర ఆఫ్రికా, మెడిటరేనియన్ ప్రాంతాలలో శాంతికి భంగకరమైన చర్య కనుక భద్రతా సంఘం నిరసించాలని సోవియెట్ ప్రతినిధి శ్రీ పి.డి. మురోజోట్ సూచించారు.

ఆయితే తన ప్రతిపాదనలను ఆయన వెంటనే తీర్మానరూపంలో ప్రవేశపెట్టలేదు.

ట్యునీసియన్ ప్రతినిధి శ్రీ మోంగీ స్లిమ్ ఫ్రాన్సు నావికాదాడులను ఉపయోగిస్తూ పౌరులను హతమార్చుతున్నదని ఆరోపించారు. ఫ్రెంచివారు వెంటనే బిజెర్టాను ఖాళీచెయ్యాలని, ఫ్రెంచి దురాక్రమణను తుదిముట్టించడానికి అవసరమైతే విశ్వరాజ్యసమితి సహాయం వెయ్యాలనీ ఆన్నారు. ఫ్రెంచి ప్రతినిధి శ్రీ ఆర్మాండ్ బెరార్డ్ ట్యునీసియన్ ప్రభుత్వం ముందుగా ఆలోచించుకునే ఈ దురాక్రమణ చర్యకు పూనుకొన్నదని ఆరోపించారు.

పారిస్‌లో అధికారులు ఓజెర్టాపై ట్యునీసియనులు బిగించిన ఉచ్చులను పడలించివేయడానికి పరిమితంగా మాత్రమే చర్యలు గైకొనబడిన వన్నారు.

నేటి రాబులకు ముందు ట్యునీసియనులు 110 మంది మరణించి, 600 మంది గాయపడి వున్నారు. అది ఎంతవరకు పెరిగినదీ వివరాలు తెలియలేదు.

ఫ్రెంచి సైనికులు బదుగురు మరణించారు. గాయపడిన వెండలోతెలియదు.

మాచవలున్నట్లు వార్తలు సూచిస్తున్నవని హామర్ షెల్డ్ తన ప్రసంగంలో పేర్కొన్నారు.

భద్రతాసంఘం నేడు సమావేశం కాగానే సమితి కార్యదర్శి హామర్‌షెల్డ్ ప్రసంగించారు.

"ట్యునీసియాలో వెంటనే చర్యతీసుకోవడం అవసరం. ఇక్కడ ఏదో అందరకు ఆమోదయోగ్యమైన ఒక తీర్మానం కోసం కాలయాపన చేయడం ఏమాత్రం తగదు" అని హామర్ షెల్డ్ హెచ్చరించారు.

బ్రిటన్, అమెరికాలు ఇంతవరకు అధికారిత్యా తమ తీర్మానాన్ని ప్రతిపాదించలేదు. తీర్మానపాఠాన్ని కూడా ప్రచురణార్థం విడుదల చేయలేదు. బహుశా తమ తీర్మానాన్ని అమెరికా, బ్రిటన్ దేశాలు రెండూ కొంత ఆలస్యంగా ప్రతిపాదించవచ్చు.

ఆరబ్ రిపబ్లిక్, లైబీరియా దేశాలు రెండు కలసి ఒక తీర్మానాన్ని ప్రతిపాదించ నున్నట్లు భద్రతాసంఘం ఆధ్యక్షుడు లియోపాల్డ్ జేనిటన్ (శుక్రవారం) ప్రకటించారు. అయితే తీర్మానంలోని వివరాలేమిటో ఆయన బయట పెట్టలేదు.

హామర్ షెల్డ్ తన ప్రసంగాన్ని కొనసాగిస్తూ బిజెర్టా స్థావరంపై యుద్ధం ప్రారంభం కాక ముందు ఉభయ బలాలు తామున్న స్థానాలకు వెళ్లిపోవాలని భద్రతాసంఘం విజ్ఞప్తి చేయాలని సూచించారు.

యుద్ధవిరమణ వెంటనే జరగాలని, ట్యునీసియా, ఫ్రాన్సులు సంప్రతింపులు ప్రారంభించవలసిందని భద్రతాసంఘం ఆదేశించాలని అమెరికా, బ్రిటన్‌లు ప్రతిపాదన స్పష్టం చేస్తున్నది.

బిజెర్టా కాల్పులలో ఫ్రెంచి యుద్ధనౌకల ప్రవేశం

ట్యూనిస్‌ని స్వాధీనం చేసుకొన్నట్లు కూడా ప్రెంచి నౌకాదళాధికారి ప్రకటన

ట్యూనిస్, జూలై 22:—

ఇంకా పట్టణంచుట్టూ భీషణపోరాటానికి పిమ్మట బిజెర్టాను తాము స్వాధీనంచేసుకొన్నామని ప్రెంచివారు నిన్నరాత్రి ప్రకటించారు.

బిజెర్టా నౌకా విమాన స్థావరం అధిపతి మిరర్ మాక్ అమ్మాన్ ప్రతినిధుల తో ప్రసంగిస్తూ ట్యునీసియన్ దిగ్బంధ, ని విషయంపై, ప్రెంచి స్థావరాలను పదిలం చేసుకొన్నామనీ, రాకపోకలు యథేచ్ఛగా సాగు తున్నవనీ అన్నారు

బిజెర్టాపై ప్రెంచి దురాక్రమణను గురించి ట్యునీసియా చేసిన ఫిర్యాదును పరిశీలించేనిమిత్తం భద్రతా సంఘం నిన్నరాత్రి సమావేశమైనట్లు మిత్రత్వ ట్యునీసియానే తాము ఆక్రమణకుగురయినట్లు ట్యునీసియా ప్రతినిధులు సూచించారు.

"ఈ చర్యలను సాధ్యమైనంత త్వరలో నిలిపి వేయుటమే మా కర్తవ్యం" అని అడ్మిరల్ మాన్ పత్రికా ప్రతినిధులతో అన్నారు.

ప్రెంచి సేనలు ట్యునీసియనుల నుంచి తీవ్ర ప్రతిఘటన ఎదుర్కొంటూ బిజెర్టా పట్టణ వ్యవహారంలోకి చొచ్చుకువెళ్లినవట.

రోజంతా పొగిన పోరాటంలో వందలాదిగా పౌరులు మరణించారని ఒక ట్యునీసియన్ ప్రతినిధి అన్నారు. "బిజెర్టా పట్టణాన్ని ప్రెంచి సైనికులు ఆక్రమించుకొన్నప్పటికీ యిశ్వరవార్తా ద్వారా ప్రపంచానికి తెలియవలసిందని మేము ట్యునీసియనులను కోరుతాము" అని ఈ ప్రతినిధి అన్నారు.

ట్యునీసియా రాజధానిలో ఆంగ్లేయుల ఆస్తులు ధ్వంసం

లండన్, జూలై 22:—

ట్యునీసియా రాజధాని ట్యూనిస్‌లో ఆంగ్లేయుల ఆస్తులు ధ్వంసం చేయబడినట్లు ఈ రోజు ఇక్కడ ప్రకటించారు.

ట్యూనిస్‌లోని బ్రిటిష్ రాయబార కార్యాలయం, బ్రిటిష్ కౌన్సిల్ కార్యాలయం, బ్రిటిష్ పౌరుల ఆస్తులు ధ్వంసం చేయబడినట్లు ఈ రోజు ఇక్కడ ప్రకటించారు.

ట్యూనిస్‌లోని బ్రిటిష్ రాయబార కార్యాలయం, బ్రిటిష్ కౌన్సిల్ కార్యాలయం, బ్రిటిష్ పౌరుల ఆస్తులు ధ్వంసం చేయబడినట్లు ఈ రోజు ఇక్కడ ప్రకటించారు.

బాటూజీ....

"నీ టి. ఏ. బిల్లు మంజూరు కావడానికి కొంతకాలం పట్టేటలాగుంది: నీ విదేశయాత్ర మంజూరుకు సంబంధించిన ఉత్తరువులు వగైరా మాకు అధికార రీత్యా ఇంకా రాలేదు."



"నన్ను వదులుతావేమో!"

రాష్ట్రపతి ఆరోగ్య పరిస్థితిలో కొంత మెరుగు

సాయంత్రంనుండి మార్పులేదని ప్రకటన

న్యూఢిల్లీ, జూలై 22—

రాష్ట్రపతి రాజేంద్రప్రసాద్ ఆరోగ్యపరిస్థితి మొత్తంమీద మెరుగయినదని నేటిరాత్రి ఏడుగంటలకు వెలువడిన డాక్టర్ల ప్రకటన తెలుపుతున్నది. ఆయన పరిస్థితిలో ఎలాంటి మార్పు రాలేదని అతరువాత ఎనిమిది గంటలకు వెలువడిన మరొక ప్రకటనలో కూడా డాక్టర్ల స్పష్టంచేశారు.

ఏడుగంటలకు డాక్టర్లు విడుదల చేసిన ప్రకటనలోని వివరాలివి:

"రాష్ట్రపతి రాజేంద్రప్రసాద్ ఆరోగ్య పరిస్థితి మొత్తంమీద మెరుగయింది. ఆయన ఉష్ణోగ్రత 100 డిగ్రీలకు తగ్గింది. రక్తపు పోటు మామూలుగా వుంది."

"నాడి కొట్టుకోవడం మామూలు స్థాయికి చేరుకుంటున్నది. వేడు తిరిగి రక్తాన్ని ఎక్కించడం జరిగింది. ఇంతవరకు రక్తం ఎక్కించిన నందున వ్యతిరేకమైన మార్పులు రాలేదు."

ఏడుగంటలకు వెలువడిన ప్రకటనలో రాష్ట్రపతి పరిస్థితిలో ఎలాంటి మార్పు లేదని, ఏడుగంటలప్పుడు ఉన్న పరిస్థితి కొనసాగుతున్నదని డాక్టర్లు వివరించారు.

వారి నెలో ఉదయం రాష్ట్రపతి పరిస్థితి ఆందోళనకరంగా వుందని డాక్టర్లు ప్రకటించారు. 11—15 గంటలకు వెలువడిన ప్రకటనలో రాష్ట్రపతి పరిస్థితి ఆందోళనకరంగా వున్నట్లు డాక్టర్లు వివరించారు.

ఎలిజెబెత్ రాణి సందేశం

రాష్ట్రపతి ఆరోగ్య పరిస్థితిపట్ల తమ ఆందోళన వెలిబుచ్చుతూ బ్రిటిష్ రాణి ఎలిజబెత్, నేపాల్‌రాజు మహేంద్ర, సింహళం గవర్నర్ జనరల్, టర్కీ ప్రెసిడెంట్ సందేశాలు పంపారు. ప్రెసిడెంట్ కార్యాలయానికి దేశం నలుమూలల నుండి, విదేశాల నుండి ఉత్తరాలు కుప్పలు కుప్పలుగా వచ్చిపడుతున్నాయి.

ప్రెసిడెంట్ పరిస్థితి గురించి విదేశాల రాయబారులు అడిగి తెలుసుకొంటున్నారు. సోవియట్ రాయబారి బెదిదెవ్ డాక్టర్ ప్రసాద్ క్షుణ్ణంగా పున్న డాక్టర్ సేన్ నర్సింగ్ హోమ్‌కు వచ్చి పరామర్శించారు. రష్యా రాయబారి ప్రత్యేకంగా ఒక సందేశాన్ని కూడా పంపారు.

రాష్ట్రపతి రాజేంద్ర ప్రసాద్ నిన్న రాత్రి సరిగా నిద్రపోలేదు. వికోదనంలో కొంచెం రక్తం కనిపిస్తూ ఉన్నది. డాక్టర్లు మళ్లీ క్రొత్త రక్తాన్ని ఎక్కించారు. ఆయనకు ఇప్పుడు 101.4 డిగ్రీల (ఫారెన్‌హీటు) జ్వరం ఉన్నది. రక్తపు పోటు కూడా కొంచెం తగ్గింది.

రాష్ట్రపతి శరీరంలోకి రక్తాన్ని ఎక్కించే ప్రక్రియను ప్రత్యేకంగా పర్యవేక్షించే నిమిత్తం ఈవిషయంలో ప్రత్యేక ఫిజీషియన్ కర్నల్ బర్న్ సైనిక దళాల వైద్య కళాశాలనుంచి పిలువ బంపబడ్డారు.

ఈరోజు ఉదయం 8 గంటలకు డాక్టర్లు ఆందజేసిన ఒక బ్యులిటిన్ ఇలా తెలియుచున్నది:

"ప్రెసిడెంట్ రాజేంద్రప్రసాద్ ఆరోగ్య పరిస్థితి మళ్లీ కొంచెం ఆందోళనకరంగా పరిణమించింది. మళ్లీ ఆయన రక్తపువాంతి చేసుకున్నారు. అయితే ఆయన సాధారణ ఆరోగ్య పరిస్థితి మాత్రం ప్రమాదకరంగా లేదు."

కర్నల్ రావు, కర్నల్ మిత్ర ఈ ప్రకటనపై సంతకాలు చేశారు.

వైద్య ప్రెసిడెంట్ డాక్టర్ రాధాకృష్ణన్, ప్రధాని నెహ్రూ, శ్రీ లాల్‌బహదూర్‌శాస్త్రి, శ్రీ మొరార్జీదేశాయ్, శ్రీ కె.సి. రెడ్డి, ప్రొఫెసర్ హుమాయూన్ కబీర్, శ్రీమతి ఇందిరాగాంధీ నేటి ఉదయం నర్సింగ్ హోంకు వచ్చి రాష్ట్రపతి క్షేమసమాచారాన్ని ఆరోగ్య పరిస్థితిని విచారించారు.

ప్రెసిడెంట్ ప్రసాద్ ఆరోగ్య పరిస్థితిని పరీక్షించిన డాక్టర్ ఎ. పి. బాగా, ఆయనకు శస్త్రచికిత్స అవసరంలేదన్న అభిప్రాయాన్ని వెలిబుచ్చారు. రాష్ట్రపతి కుటుంబ వైద్యుడు డాక్టర్ వర్మకూడా ఇదే అభిప్రాయాన్ని వెలిబుచ్చారు.

సాయంత్రం గం. 5-30 ల ప్రకటన

నిన్న అభివృద్ధి మాపకంగా కన్పించి నేటి ఉదయం తిరిగి ఆరోగ్యపరిస్థితి విషమించిన రాష్ట్రపతి నేడు సుఖంగా నిద్రించారు.

నేటి సాయంత్రం గం. 5—30 లకుడాక్టర్లు చేసిన ప్రకటనలో రాష్ట్రపతి శరీర ఉష్ణోగ్రత 100 డిగ్రీలకు పచ్చిందనీ, రక్తపుపోటు పరిస్థితి కూడా కొంతవరకు అభివృద్ధి చెందిందనీ తెలియ జేశారు.

"ఆయన గుండె, ఫూపిరి తిత్తులు సంతృప్తికరంగా పనిచేస్తున్నవి" అని కూడా ఈ ప్రకటనలో పేర్కొనబడింది.

త్రిచూర్ జిల్లాలో తిరిగి వరదలు

పల్లపు ప్రాంతాలు నీటముంపు

త్రివేండ్రం, జూలై 22:—

త్రిచూర్‌జిల్లా పల్లపు ప్రాంతాలు తిరిగి రెండవసారి వరదలగురి అయినవి. దక్షిణతూర్పు ప్రాంతాల నదులు నాలుగు కొన్నిచోట్ల వివరీతంగా ప్రవహిస్తూ భూములను ముంచెత్తుతున్నవి.

గోదావరి నీటిమట్టం పెరుగుదల

భద్రాచలం వద్ద 143.5 అడుగులు

భద్రాచలం, జూలై 22:—

భద్రాచలం వద్ద గోదావరినీటిమట్టం నిన్నటి నుంచి క్రమంగా పెరుగుతూ వచ్చింది. నేటి సాయంకాలం నీటిమట్టం 143. 5 అడుగులకు చేరింది. దుమ్ముగూడెం ఆనకట్టవద్ద గోదావరి నీటిమట్టం10. 7 అడుగులు. వచ్చే 24 గంటలలోపున యిది యింకొక 2 అడుగులు పెరగవచ్చును. తబరి, కిన్నెరసాని, తల్లవూరు ఉపనదుల నీటి మట్టం పెరుగుతున్నది.

కృష్ణానది నీటిమట్టం 16-2 అడుగులకు పెరుగుదల

విజయవాడ-హైదరాబాద్‌ల మధ్య బండ్లు రాకపోకలు బంద్

విజయవాడ, జూలై 22:—

కృష్ణానది నీటిమట్టం నేటి సాయంకాలం 16 అడుగులకు చేరుకొన్నది. సాయంకాలం 6 గంటలకు 16.2 అడుగులకు పెరిగింది. రేపటి ఉదయానికి నీటిమట్టం ఇంకొక అడుగు పెరుగ వచ్చునని పి. డబ్ల్యూ. డి. అధికారులకు సమాచారం అందింది.

విజయవాడ — హైదరాబాద్ రోడ్డుతో ఖమ్మంపట్టణం, మూలపాడుల మధ్య కృష్ణానది వరద ముంచెత్తడం వల్ల విజయవాడ, హైదరాబాద్‌ల మధ్య తిరిగి బండ్లు రాకపోకలు స్తంభించి పోయాయి. కొన్ని ఎక్స్‌ప్రెస్ బస్సులు మాత్రం గుంటూరు, నాగార్జునసాగర్ మీదుగా నేడు హైదరాబాద్‌కు ప్రయాణం చేశాయి.

తుంగభద్ర వరద తగ్గుదల

బళ్ళారి, జూలై 22:—

గత సాయంత్రం కంపిలి సమీపాన్ని ముంచి వేసిన తుంగభద్ర వరదలు నేడు ఆశ్చర్యకరంగా తగ్గుదల ప్రదర్శించాయి.

తుంగభద్ర డాము దిగువనున్న హొత్ ఫిల్డ్స్ ఇంకా వరదనీటిలో మునిగియే యున్నది.

రాయచూరు జిల్లాలోని గురుగుంతి తదితర పల్లపు ప్రాంతాలలో వరద ఉధృతి తగ్గుముఖం పట్టింది.

గత 30 సంవత్సరాలలోను తుంగభద్రకు ఇంత పెద్దదైన వరద రావటం ఇది మూడవ సారి.

కావేరి నీటిమట్టం పెరుగుదల

మధ్యాహ్నం, జూలై 22:—

ప్రస్తుతం ఆనకట్టవద్ద కావేరి నీటిమట్టం 56 అడుగులకు చేరుకొన్నది. సాయంకాలం 6 గంటలకు 56.2 అడుగులకు పెరిగింది. రేపటి ఉదయానికి నీటిమట్టం ఇంకొక అడుగు పెరుగ వచ్చునని పి. డబ్ల్యూ. డి. అధికారులకు సమాచారం అందింది.

విజయవాడ — హైదరాబాద్ రోడ్డుతో ఖమ్మంపట్టణం, మూలపాడుల మధ్య కృష్ణానది వరద ముంచెత్తడం వల్ల విజయవాడ, హైదరాబాద్‌ల మధ్య తిరిగి బండ్లు రాకపోకలు స్తంభించి పోయాయి. కొన్ని ఎక్స్‌ప్రెస్ బస్సులు మాత్రం గుంటూరు, నాగార్జునసాగర్ మీదుగా నేడు హైదరాబాద్‌కు ప్రయాణం చేశాయి.

తుంగభద్ర వరద తగుదల

బళ్ళారి, జూలై 22:—

గత సాయంత్రం కంపిలి సమీపాన్ని ముంచి వేసిన తుంగభద్ర వరదలు నేడు ఆశ్చర్యకరంగా తగ్గుదల ప్రదర్శించాయి.

తుంగభద్ర డాము దిగువనున్న హొత్ ఫిల్డ్స్ ఇంకా వరదనీటిలో మునిగియే యున్నది.

రాయచూరు జిల్లాలోని గురుగుంతి తదితర పల్లపు ప్రాంతాలలో వరద ఉధృతి తగ్గుముఖం పట్టింది.

గత 30 సంవత్సరాలలోను తుంగభద్రకు ఇంత పెద్దదైన వరద రావటం ఇది మూడవ సారి.

కొత్తగూడెం విద్యుచ్ఛక్తి ప్రాజెక్టుకు ప్రపంచ బ్యాంకుచే ఋణం

—త్వరలోనే మంజూరు

(మన విలేఖరి) ఢిల్లీ, జూలై 22—

దామోదరలోయ, కొత్తగూడెం (ఆంధ్రప్రదేశ్) కోయ్నా విద్యుచ్ఛక్తి పథకాలకు ప్రపంచబ్యాంకు త్వరలోనే 5 కోట్ల డాలర్లు అప్పు మంజూరు చేయగలదని తెలుస్తున్నది.

కలకత్తా రేవు అభివృద్ధికి 2.1 కోట్ల డాలర్లను ఇవ్వటానికి ప్రపంచబ్యాంకు ఇదివరకే అంగీకరించింది. ప్రైవేటురంగంలో బొగ్గుపరిశ్రమకు తృతీయ ప్రణాళికలో రైల్వే అభివృద్ధికి కూడ ప్రపంచబ్యాంకు తాను ఇచ్చే అప్పు సహాయం గురించి త్వరలోనే నిర్ణయంగైకొనవున్నది.

అధికారులతో, గనుల యజమానులతో కూడిన ఒక భారతీయ బృందం ఇప్పటికే వాషింగ్టన్‌లో ప్రపంచబ్యాంకు అధికారులతో సంప్రతింపులు జరుపుతున్నది రైల్వేకు. చెందిన ఒక ఉన్నతాధికార బృందం బహుశా ఆగస్టు చివరలో వాషింగ్టన్ వెళ్లవచ్చు.

ప్రపంచబ్యాంకుతోపాటు దాని అనుబంధ సంస్థ అయిన అంతర్జాతీయ అభివృద్ధిసంఘంకూడ భారతదేశానికి ఆనేకమైన అప్పులు ఇవ్వగలదని భావిస్తున్నారు. ఈ సంఘం ఇటీవలనే రవిశంకర్ అభివృద్ధికి 6 కోట్లడాలర్లు మంజూర్లు చేసింది. ఈ సంఘం ఉత్తరప్రదేశ్‌లో గొట్టపు బావులు దింపటానికి, మహారాష్ట్రలో గ్రామీణ విద్యుత్శక్తి పథకాలకు, గుజరాత్ ఒరిస్సాలలో చిన్న నీటివనర్లకు కూడ కొంతమొయం చేయగలదని భావించబడుతున్నది

ప్రపంచబ్యాంకు అంతర్జాతీయాభివృద్ధి సంఘం కలసి భారతదేశ తృతీయ ప్రణాళికకు మొదటిరెండుసంవత్సరాలలో ఇస్తామని వాగ్దానం చేసిన 40 కోట్ల డాలర్లలో 1961—62 సంవత్సరంలో 25 కోట్ల డాలర్లు, 1962—63 సంవత్సరంలో 15 కోట్ల డాలర్లు ఇవ్వగలదని అభిజ్ఞవర్గాలవారు చెపుతున్నారు.

బ్రిగేడర్ కె. ఎ. యస్. రాజా

కాటంగాలోని సమితి సైన్యాలకు కమాండర్‌గా నియామకం

లియోపాల్డ్‌విల్లి, జూలై 22:—

ఉత్తర కాటంగాలో భారత సైనికదళాలకు కమాండర్‌గావున్న బ్రిగేడర్ కె. ఎ. యస్. రాజా, కాటంగాలోని సమితి సైన్యాలకు కమాండర్‌గా నియుక్తులై సమితి ప్రతినిధి ఒకరు నేడు తెలియజేశారు.

కాటంగాలో ప్రస్తుతం సమితి సైనికులు 10 వేల మంది కలరు. కమాండర్ రాజా తమ కార్యాలయాన్ని ఏబాజెక్ విల్లిలో వెంటనే గలరు

అమెరికాలో భారత రాయబారిగా

శ్రీ బి.కె. నెహ్రూ నియామకం

న్యూఢిల్లీ, జూలై 22:—

భారత ప్రభుత్వ ఆర్థిక వ్యవహారాల కమిషనర్‌గా వున్నున్న శ్రీ బి కె. నెహ్రూ, అమెరికాలో భారత రాయబారిగా నియమింపబడ్డారని నేడు అధికారికంగా ప్రకటించబడింది.

త్వరలోనే ఆయన తమ నూతన పదవిని స్వీకరిస్తారు.

కాల్గేట్ వాడి నోటినించి దుర్వాసన రాకుండా చేసుకోండి రోజంతా దంతక్షయం రాకుండాకూడా కాపాడుకోండి!

సిఫారసు: ఒట్టు మాది తోడూ మీది
కాల్గేట్ టెంటల్ క్రీమ్ పోటీలో
దుర్వాసన మరియు దంతక్షయము
పకు కారణమైన సూక్ష్మక్రిములను
85 % వరకు తొలగించును.

కాల్గేట్ 10 సంవత్సరాల పరిశోధన ఫలితంగా ఈ ప్రత్యేక ఫార్ములా రూపొందించబడింది. ఈ ఫార్ములా మీ నోటిలో ఏర్పడే ఆమ్లాలను తటస్థపరచి, పళ్ళ ఎనామిల్ పొరను పటిష్టపరుస్తుంది. ఈ ఫార్ములా మీ నోటిలో ఏర్పడే దుర్వాసనను కలిగించే బాక్టీరియాను నాశనం చేస్తుంది. ఈ ఫార్ములా మీ నోటిలో ఏర్పడే ఆమ్లాలను తటస్థపరచి, పళ్ళ ఎనామిల్ పొరను పటిష్టపరుస్తుంది.

కాల్గేట్ టూత్ పౌడర్ వాడకం వల్ల మీ నోటిలో ఏర్పడే దుర్వాసనను కలిగించే బాక్టీరియాను నాశనం చేస్తుంది. ఈ ఫార్ములా మీ నోటిలో ఏర్పడే ఆమ్లాలను తటస్థపరచి, పళ్ళ ఎనామిల్ పొరను పటిష్టపరుస్తుంది.

కాల్గేట్ టూత్ పౌడర్ వాడకం వల్ల మీ నోటిలో ఏర్పడే దుర్వాసనను కలిగించే బాక్టీరియాను నాశనం చేస్తుంది. ఈ ఫార్ములా మీ నోటిలో ఏర్పడే ఆమ్లాలను తటస్థపరచి, పళ్ళ ఎనామిల్ పొరను పటిష్టపరుస్తుంది.

కాల్గేట్‌తో క్రమం తప్పకుండా పళ్ళ తోముకోండి

- నోటి దుర్వాసనను పోగొట్టును
- దంతక్షయమును నిరోధించును
- పళ్లను మెరుస్తూ ఉండేలా ఉంచును

మీకు ప్రియతమ వ్యక్తులంటే, మీ బాధ్యతలన్నిటిలో ఏ మాత్ర కాల్గేట్ టూత్ పౌడరు ద్వారా పొందగలరు--- ఒక రూపాయి నెలలు వస్తుంది

నోరు ఎప్పుడూ శుభ్రముగా, కాంతిగా ఉంచుటకు సరియగు పద్ధతి ఏమిటంటే క్రింద ఇవ్వబడిన 7 సులభమైన సూత్రములను పాటించడమే. ఈ సూత్రములు పాటించడం వలన మీ నోరు ఎప్పుడూ తాజాగా ఉంటుంది. మీ దంతాలు ముత్యాల్లా మెరుస్తాయి. మీ చిగుళ్ళు ఆరోగ్యంగా ఉంటాయి. మీ నోటి దుర్వాసన పోతుంది. మీ దంతక్షయం ఆగిపోతుంది.

1. ప్రతిరోజూ కనీసం రెండుసార్లు పళ్ళు తోముకోవాలి.
2. ప్రతిసారీ పళ్ళు తోముకున్నప్పుడు కనీసం 2 నిమిషాలు పళ్ళు తోముకోవాలి.
3. పళ్ళు తోముకోవడానికి మృదువైన బ్రష్ వాడాలి.
4. పళ్ళు తోముకోవడానికి మంచి టూత్ పేస్ట్ లేదా టూత్ పౌడర్ వాడాలి.
5. పళ్ళు తోముకున్నప్పుడు పళ్ళ వరుసలకు అడ్డంగా బ్రష్ ను అటూ ఇటూ రుద్దాలి.
6. పళ్ళు తోముకున్నప్పుడు చిగుళ్ళ మీద మృదువుగా మర్దనా చేయాలి.
7. పళ్ళు తోముకున్నప్పుడు నోటిలోపల ఉన్న అన్ని ఉపరితలాలను శుభ్రపరచాలి.

ఈ సూత్రములు పాటించడం వలన మీ నోరు ఎప్పుడూ తాజాగా ఉంటుంది. మీ దంతాలు ముత్యాల్లా మెరుస్తాయి. మీ చిగుళ్ళు ఆరోగ్యంగా ఉంటాయి. మీ నోటి దుర్వాసన పోతుంది. మీ దంతక్షయం ఆగిపోతుంది.

కాల్గేట్ టూత్ పౌడర్ వాడకం వల్ల మీ నోటిలో ఏర్పడే దుర్వాసనను కలిగించే బాక్టీరియాను నాశనం చేస్తుంది. ఈ ఫార్ములా మీ నోటిలో ఏర్పడే ఆమ్లాలను తటస్థపరచి, పళ్ళ ఎనామిల్ పొరను పటిష్టపరుస్త